నవ్య నక్షత్రం



# ముహూర్తం

రాజీ

**విశాఖపట్నం... సీతమ్మధార ప్రాంతం**

**ఉదయం: 4గం-30ని॥**

**చిక్కని నిశీధిలో చక్కని నిద్రపోతున్నది నగరం.**

**నిశీధి నిశ్శబ్దాన్ని ఛేధిస్తూ ఫోన్ రింగ్ అవుతోంది ఆ ఇంట్లో.**

**ఫోన్ లిఫ్ట్ చేసింది స్వాతి నిద్ర మత్తులోనే.**

**'' హలో ఎవరు?'' అంది బద్ధకంగా.**

**'నేను లహరిని''**

**''ఈ టైమ్‌లో ఫోనా?'' ఏంటి విషయం?''**

''..............''

''వ్వాట్!... నిజమా?!''

''నిజమే''

'' ఎప్పుడూ? ఎలా?'' అంది స్వాతి.

''..........''

ఫోన్‌లో విన్న దానితో షాక్‌కి లోనయింది స్వాతి. ఒక్కసారి కుప్పకూలిపోయింది. ఫోన్‌ని అలాగే వదిలేసి. ఇంతలో ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు.

ఎలాగో ఓపిక చేసుకొని లేచి మెయిన్ డోర్ వైపు వెళ్లింది.

డోర్ తెరిచేలోపే.కరెంటుపోయింది.

వణుకుతున్న చేతులతో డోర్ తీసింది.

బయట ఉరుములు, మెరుపులతో వాన కురుస్తోంది.

ఉన్నట్లుండి మెరిసింది ఒక మెరుపు.

ఆ మెరుపు వెలుగులో మెరుపు తీగలా మెరుస్తున్న ఒక యువతి కనిపించింది.

ఆమెను చూడగానే స్వాతికి పై ప్రాణాలు పైనే పోయినంత పనయింది.

అసలే ఫోన్‌కాల్ వల్ల వచ్చిన షాక్.

ఆ యువతి రాక వల్ల వచ్చిన మరొక షాక్.

''శ్రీ వల్లీ... నువ్వా?'' అంది స్వాతి భయం భయంగానే.

''అవును- నేనే, లోపలికి రావచ్చా? అంది శ్రీవల్లి.

''ఆ !... రా!.. రా!'' అంది స్వాతి.

సోఫాలో కూర్చుంది శ్రీవల్లి.

''క్యాండిల్ వెలిగించుకొస్తానే'' అని ముందుకడుగేసింది. నిర్ఘాంత పోయింది స్వాతి. తన ముందున్న తన నీడను చూసి. అప్పుడు గమనించింది తన వెనుకనుండి వచ్చే వెలుగుని.

ఆమె వెనక్కి తిరిగి చూసింది.

తన వెనుక, శ్రీవల్లి ముందు వెలుగుతున్నాయి క్యాండిల్స్.... టీపాయ్‌పైన.

తను క్యాండిల్ తేలేదు. శ్రీవల్లి అక్కడే వుంది. మరి ఎలా వెలిగింది క్యాండిల్? ఏమో?

తను ఫోన్‌లో విన్న విషయం నిజమేనా?

అదే నిజం అయితే ఆమె తన ప్రాణ స్నేహితురాలు శ్రీవల్లి కాదా?

తెల్లవారితే శ్రీవల్లి పెళ్లి.

ఆ పెళ్లికే వెళ్లారు స్వాతి పేరెంట్స్.

''ముహూర్తం ఎన్నంటికే?''

''9.30 గం॥లకు అంది శ్రీవల్లి.

''మరి ... ఇప్పుడు... ఇక్కడికి?'' అంది సందేహంగా.

''నిన్ను తీసుకుని వెళ్దామని''

''ఎందుకు?''

''నన్ను పెళ్లికూతురిని చేయటానికి''

''నేనెలాగు వస్తాను కదా?''

''స్నేహితురాలివి కదా! దగ్గరుండి తీసికెళ్దామని'' మతిపోతోంది స్వాతికి ఆమె మాటలు వింటుంటే.

***

ఉదయం: 4 గం॥ 30 ని.

అది సునీల్ ఇల్లు.

ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు.

బెడ్ రూమ్‌లో నుండి బయటికి వచ్చాడు. అంతే కరెంట్ పోయింది.

తడుముకుంటూ వెళ్లి డోర్ తీశాడు.

బయట ఉరుములు, మెరుపులతో వర్షం.

ఆ మెరుపుల వెలుగులో ఒక వ్యక్తి నిలబడి వున్నాడు. అతనే శ్రీరామ్.

''శ్రీరామ్! నువ్వా?''

''అవును, నేనే'' అంటూ లోపలి కొచ్చి సోఫాలో కూర్చున్నాడు.

చార్జింగ్ లైటు తెద్దామని వెళ్తున్నాడు సునీల్.

''చార్జింగ్ లైటు ఇక్కడ వెలుగుతుంటే ఏం తెద్దామని వెళ్తున్నావు?'' అని ప్రశ్నించాడు శ్రీరామ్.

తను మనసులో అనుకున్న మాట శ్రీరామ్‌కెలా తెలిసింది? తను కూడా శ్రీరామ్ ప్రక్కనే కూర్చున్నాడు.

''ఏంట్రా ఈటైమ్‌లో...'' అన్నాడు సందేహంగా సునీల్

''నీతో కలసి వెళ్దామని''

'' ఎక్కడికి?''

''శ్రీవల్లి పెళ్లికి''

''ఏంటి!...? నువ్వు? శ్రీవల్లి పెళ్లికా?''

''ఏం రాకూడదా?''

''వచ్చి ఏడుస్తూ కూర్చుంటావా?''

''కాదు, శ్రీవల్లిని పెళ్లికూతురుగా చూద్దామని''

''నీవు లేందే ఆమె పెళ్లికూతురు అవ్వదా?''

''ఖచ్చితంగా''

''పెళ్లి నీతో కాదు తెలుసా?''

''తెలుసు''

''తెలుసా...!''

''అయినా సరే నా సమక్షంలోనే పెళ్లి కూతురుగా తయారవుతుంది''

శ్రీరామ్ ప్రేమించిన శ్రీవల్లి దూరం అవుతోందన్న బాధతో అలా అంటున్నాడని భావించాడు సునీల్.

కాని అతనికి తెలియని విషయం ఒకటుంది.

ఏమిటది....?

***

స్వాతి వెలిగించింది ఇంకో క్యాండిల్

బయలుదేరింది వంటింట్లోకి కాఫీ పెట్టడానికి. తన వెనక అడుగుల సవ్వడి అవటంతో వెనక్కి చూసింది. శ్రీవల్లి కూర్చున్న చోటే వుంది. మరెవరు?

కిచెన్‌లోకి వచ్చి నిర్ఘాంతపోయింది. అక్కడ కనిపించిన దృశ్యం చూసి.

అక్కడ ... శ్రీవల్లి... కాఫీ చేస్తూ... తనకంటే ముందు వచ్చి... క్యాండిల్ వెలిగించి... ఎలా సాధ్యం!

''ఎప్పుడు వచ్చావు?.... నా కంటే ముందు స్వాతి అంది.

''గాలిలో తేలుకుంటూ వచ్చా'' అంది శ్రీవల్లి.

ఒక్కసారి గుండె ఘల్లుమంది స్వాతి.



ఇంతలో కరెంటు వచ్చింది.

ఇద్దరూ డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చి సోఫాలో కూర్చున్నారు.

స్వాతి టీపాయి వంక చూసింది అలవోకగా.

చిన్న ఆశ్చర్యం.

అక్కడ క్యాండిల్ కాని, క్యాండిల్ వెలిగిన సూచన గానీ లేవు.

''శ్రీరామ్‌కి వెడ్డింగ్ కార్డిచ్చావా?'' అంది బాధతోనే స్వాతి.

''పంపించాను సునీల్‌తో''

''ఎలా వున్నాడు?''

''ప్రాణాలు కోల్పోయాక ఎలా వుంటాడు?''

''ఏమిటి?''

''నేనే అతని పంచప్రాణాలు. నన్ను కోల్పోయాడుగా అందుకని''

అసలు శ్రీరామ్ క్షేమంగా ఉన్నాడా?'' స్వాతి సందేహం.

***

కరెంటు వచ్చింది సునీల్ ఇంట్లో.

అన్ని గదులలోనూ లైట్లు వెలుగుతున్నాయి దేదీప్యమానంగా.

''నువ్వేమైనా లైట్లు ఆన్ చేశావా? శ్రీరామ్''

''లేదురా, నేనిక్కడే వున్నాగా, నువ్వేమైనా వేశావా?'' అన్నాడు శ్రీరామ్.

మరెవరు ఆన్ చేశారు. తను పడుకునేటప్పుడు అన్ని స్విచ్‌లు, టి.వి స్విచ్‌తో సహా ఆఫ్ చేశాడు. వెంటనే టి.వి వైపు చూశాడు. అది ఆన్‌లో వుంది.

''నువ్వేమైనా టి.వి. ఆన్ చేశావా'' అని అడిగాడు శ్రీరామ్‌ని.

''నేనెందుకు చేస్తానురా? రిమోట్ నా దగ్గర వుందా?''

నిజమే రిమోట్ టి.వి రేక్‌లో వుంది.

సునీల్‌కి కొంచెం తలనెప్పి అనిపించి టాబ్లెట్ కోసం టి.వి. రేక్ దగ్గరకు వెళ్లాడు.

అక్కడ... తను చూసేది నిజమేనా...?

టి.వి ఆన్‌లో వున్న ప్లగ్ పాయింట్‌లో స్విచ్ ఆఫ్‌లో వుంది. మరెలా వస్తోంది టి.వి?

రిమోట్ తెచ్చి టిపాయ్ మీద పెట్టి స్టన్ అయ్యాడు.

అక్కడ ఛార్జింగ్ లైటులేదు. గదంతా వెతికాడు. అది ఇంతకు ఎక్కడ వుందో అక్కడే వుంది.

సునీల్‌కు నోటమాట రావటం లేదు.

అయినా నెమ్మదిగా ''ఏరా నువ్వేమైనా చార్జింగ్ లైటును అక్కడ పెట్టావా?'' అన్నాడు సునీల్.

''కూర్చున్న చోటునుండి కదలకుండా మీ ఇంట్లో అన్ని వస్తువులు కదపటానికి నేనేమైనా దెయ్యం అనుకున్నావా?'' అన్నాడు శ్రీరామ్.

ఇంతకుముందు వచ్చిన ఫోన్‌కాల్.... జరిగే చిన్న చిన్న సంఘటనలు... శ్రీరామ్ మాటలు... తలచుకుంటే సునీల్ వంట్లో రక్త ప్రసరణ పెరిగిపోతుంది.

అసలు తన ముందున్నది 'శ్రీరామ్ అవునా?''

***

''ఇంట్లో చెప్పే వచ్చావా?'' అంది స్వాతి.

''చెప్తే రానిస్తారా?''

''అసలు ఇంటి దగ్గర ఎవరైనా వున్నారా?''

''లేరు... దాదాపు అందరూ కళ్యాణ మంటపంలో వున్నారు.''

''వచ్చేటప్పుడు ఎవరూ నిన్ను చూడలేదా?''

''లేదు చూసినా, నేను కనపడను''

''కనపడకపోవటం ఏంటీ?''

''అదే..ఎవరూ చూడకుండా వచ్చాగా...అదే?''

''మరి మీ కళ్యాణమంటపానికి వెళ్దామా?''

సమాధానం లేకపోయేసరికి ప్రక్కకి తిరిగి చూస్తే... పక్కన లేదు శ్రీవల్లి.

ఎప్పుడు వెళ్లిందో కిటికీ దగ్గర నిలబడి వుంది.

''జుట్టు విరబోసుకొని దెయ్యంలా అక్కడ నిలబడ్డావేంటి?'' అంది స్వాతి.

''నేను దెయ్యాన్నేగా'' అంది శ్రీవల్లి.

''దెయ్యానివా?!''

''అర్ధరాత్రి రోడ్డు పట్టుకుని తిరిగే వాళ్లనే మంటారు?''

దెయ్యం అన్నమాట వినగానే స్వాతి వెన్నులో చలిపుట్టింది.

''వర్షం చూస్తున్నావా కిటికీలోనుంచి'' స్వాతి

''లేదు, తగ్గిపోయింది వర్షం''

''శ్రీరామ్‌కి వర్షం అన్నా, వర్షంలో తడవటం అన్నా చాలా ఇష్టం కదూ!''

''అవును, నాక్కూడ'' అంది శ్రీవల్లి.

''వర్షంలో తడుస్తావా ఇప్పుడెళ్లి'' అంది స్వాతి.

''నేను వర్షంలోకి వెళ్లినా తడవను'' అంది శ్రీవల్లి.

''వర్షంలోకి వెళ్తే తడవకుండా వుంటారా ఎవరైనా?''

''నేను తడవనే! ఎందుకంటే ఇప్పుడు వర్షం లేదుగా'' స్వాతి వంక చూసి అంది శ్రీవల్లి.

''నాకొక హెల్పు చేస్తావా?''

''ఏం చేయాలి?''

****

''శ్రీరామ్... నువ్విక్కడకెలా వచ్చావ్?''

''స్కూటర్‌లో''

''వర్షంలో తడవలేదు రెయిన్ కోటు తెచ్చావా?''

''తేలేదు''

''మరెలా? తడవకుండా వచ్చావ్?''

''వర్షంతో పాటు దేవతలందరూ నా చుట్టాలు'' అన్నాడు చిరునవ్వుతో.

''ఎప్పట్నించిరా...?''

''4,5 గంటల క్రితం నుంచి''

''ఏంటి?!'' అన్నాడు ఆశ్చర్యంగా

''అదే వర్షం కురిసిన దగ్గరనుండి'' సునీల్‌తో అన్నాడు శ్రీరామ్.

''బీచ్ కెళ్దామా?''

''ఇప్పుడా?''

''ఇప్పుడే''

''వర్షంలోనా?''

''వర్షంలేదు చూడు''

సునీల్ బయటకు చూశాడు. వర్షంలేదు నిజంగానే.

స్కూటర్ కీస్ తీసుకున్నాడు శ్రీరామ్. ఇల్లు లాక్ చేశాడు సునీల్.

స్కూటర్ బీచ్‌వైపు సాగిపోతోంది.

***

శ్రీవల్లి ఒక ఉంగరం, చైన్ ఇచ్చి ''ఇవి నీ దగ్గ రుంచు'' అంది స్వాతితో.

''ఇవి నా దగ్గరెందుకే?''

''నేను వెళ్లే చోటికి అలంకరణతో రానివ్వరు''

''అత్తవారింటికి నగలతో రానివ్వరా?''

''ఇవి... శ్రీరామ్ నాకిచ్చినవి కదా, అందుకు.''

నగలు బీరువాలో పెట్టి వచ్చింది స్వాతి.

శ్రీవల్లి స్వాతితో అంది.

''బీచ్‌కెళ్దామా?''

''ఇప్పుడా? ఇప్పుడసలు ఆటోలు దొరుకు తాయా?''

''నీకు దొరకవు, నాకు దొరుకుతాయి''

''అంటే''

''అంటే, అంతేలే''

ఇల్లు లాక్ చేసింది.

బయట గేటు దగ్గర ఆటో రెడీగా వుంది ఎవరో పిలిచినట్లుగా.

***

రామకృష్ణ బీచ్.

శ్రీవల్లి, స్వాతి ఇద్దరూ ఆటోలోంచి దిగారు.

శ్రీవల్లి ఒక చిన్న కాటేజి క్రింద వున్న సిమెంటు బెంచీపైన కూర్చుంది. ఆ బెంచి పైన రెండు పేర్లు చెక్కి ఉన్నాయి. అవి శ్రీరామ్-శ్రీవల్లి

''ఏంటి శ్రీవల్లి- శ్రీరామ్ గుర్తొచ్చాడా?''

''రాలేదు''

''గుర్తుకురాలేదా?''

''మర్చిపోతేగా గుర్తుకురావటానికి, ఊపిరి పీల్చటం ఎవరైనా మర్చిపోతారా?''

''సముద్ర గర్భంలో నుండి తొలుగుతున్న మబ్బు తోసుకుంటూ వస్తున్నాడు సూర్యుడు.

శ్రీవల్లి ఏం చేస్తోందా అని చూసింది స్వాతి.

ఆమె సూర్యుడికేసి తదేక దీక్షతో చూస్తోంది.

శ్రీవల్లి ముఖం రంగురంగుల వింతకాంతులు వెదజిమ్ముతూ ఆ కాంతుల ముందు సూర్యోదయం వెలవెల బోతోంది.

కళ్లు ముద్ద మందారాల లాగా ఎర్రబడ్డాయి. ఆమె కళ్లు చూస్తే స్వాతికి భయమేసింది.

**వెం**గళప్ప పశువుల కొట్టంలోకి ఇద్దరు దొంగలొచ్చారు. మొదటివాడు ఒక ఆవుని తోలుకుని బయటకు వెళ్లాడు. రెండోవాడు ఇంకో ఆవు పలుపుతాడు విప్పుతుండగా వెంగళప్పవచ్చాడు.

''అరే నా ఆవు ఏమైంది... ఇంతకూ నువ్వెవరు'' అని దొంగను అడిగాడు.

''ఆ ఆవుని నేనేనండి... నేను చిన్నప్పుడు చెడు వ్యసనాలకు లోబడితే ఆవుగా మారిపొమ్మని మానాన్న శాపం పెట్టాడు. కాసేపటి క్రితమే శాపవిమోచన జరిగింది'' అన్నాడు.

వెంగళప్ప సంతోషించి తన దగ్గరున్న వందరూపాయిలిచ్చి ''ఇకనైనా వ్యసనాలకు దూరంగా బతుకు'' అని చెప్పి పంపించాడు.

మరుసటి రోజు సంతకెళితే తన ఆవు కనిపించింది.

దాని చెవి దగ్గరకెళ్లి ''మళ్లీ మీనాన్న ఆవుగా మారమని శాపం పెట్టాడా... వ్యసనాలు మానవు కదా'' అన్నాడు.

సూర్యోదయం చూద్దామని అటువైపు తిరిగింది. నడిసముద్రంలో పూచిన ఎర్రని కలువలా కనిపించాడు ఉదయిస్తున్న సూర్యుడు.

''సూర్యోదయం చాలా బాగుంది కదూ'' అంది స్వాతి శ్రీవల్లితో

'.....' సమాధానం లేకపోవటంతో ప్రక్కకి చూసిన స్వాతికి గుండె ఆగినంత పనయింది. తన ప్రక్కన శ్రీవల్లి లేదు.

కనుచూపు మేరలో మనుష్యుల జాడలేదు.

కాని కొంతదూరంలో... ఎవరో వ్యక్తి ఎవరి కోసమో వెతుకుతూ కనిపించాడు. అదురుతున్న గుండెలతో అడుగులో అడుగేస్తూ అతన్ని సమీపించింది.

***

స్కూటర్ కీస్ సునీల్ కిచ్చి నడపమన్నాడు శ్రీరామ్.

''ఏం నువ్వు నడపొచ్చుగా?''

''నేను నడిపితే నాతో పాటు గాలిలో తేలుతూ




ఉండాల్సిందే'' అన్నాడు శ్రీరామ్.

వేగంగా చలిగాలిని చీల్చుకుంటూ బీచ్‌వైపు పరుగులు తీస్తోంది స్కూటర్.

స్కూటర్ నడుపుతున్న సునీల్‌కి వెనక ఎవరూ లేనట్లుగా తేలికగా అనిపించింది.

చూశాడు వెనక్కి. ఉన్నాడు శ్రీరామ్. బీచ్‌కి చేరుకున్నారిద్దరూ.

ఒక చిన్న కాటేజ్ క్రింద నున్న సిమెంటు బెంచి శ్రీరామ్-శ్రీవల్లి ఎప్పుడూ కూర్చుని స్వీట్ నథింగ్స్ చెప్పుకున్న బెంచి వారి జ్ఞాపకాలకి, వారి అనుభూతులకు ప్రేమకు ఏకైక సాక్షి ఆ బెంచ్.

''నా ఉంగరం ఆ పొద దగ్గర పడింది చూడరా?'' అన్నాడు శ్రీరామ్.

వెళ్లాడు ఆ పొద దగ్గరకి సునీల్. ఏమీ లేదక్కడ వెనక్కి వచ్చాడు. శ్రీరామ్ కూడా లేడక్కడ. గుండె గుభేలుమంది. చుట్టూ వెతుతున్నాడు.

స్వాతి తనవైపు వస్తూ కనబడింది....

''స్వాతీ నువ్వా?''



# PHONE PHOBIA

## కరీనా ముద్దు కథ

షాహిద్‌తో ముద్దుసీన్ రాద్ధాంతం ముగిసినా కరీనా మాత్రం ఇంకా కోపంగానే వుంది. ఈ వ్యవహారంతో చాలా మంది సినీ ప్రముఖులు జాగ్రత్తగా వుంటున్నారు. పార్టీల్లో క్లోజ్‌గా వుంటున్నప్పుడు మాత్రం చుట్టుపక్కల ఎవరి చేతుల్లో సెల్ కెమెరాలున్నాయో అని భయపడుతున్నారు. అసలు కరీనా ముద్దుసీన్ ఎలా బయటికి వచ్చిందనేదే ప్రశ్నార్థకంగా వుంది. కరీనా తన స్వంత సెల్‌ఫోన్ పోగొట్టుకోవడం వల్ల, దాన్ని చేజిక్కించుకున్నవాళ్ళు ఈ ఫోటోని ప్రెస్‌కి వదిలారని ఒక కథనం కాగా, ఒక పార్టీల్లో షాహిద్, కరీనాలు మైమరచి వుండగా ఎవరో ఆకతాయి తన సెల్‌కి పనిచెప్పాడని అంటున్నారు. అసలు తన ప్రయివేట్ లైఫ్‌లోకి రావడానికి మీడియాకెన్ని గుండెలని కరీనా ప్రశ్నిస్తోంది. పబ్లిక్ ఫిగరైనపుడు ఇదే చావు మరి! మనకంటూ ఏమీ మిగల్చరు!

---

''నువ్వేంటిక్కడ సునీల్?''

జరిగిన సంఘటనలు చెప్పాడు సునీల్ స్వాతికి.

''అయితే మీరిద్దరు నాకంటే ముందు వచ్చారన్న మాట'' అంది

''అవును'' అన్నాడు సునీల్.

''ముందుకు వెళ్లి వెదుకుదాము'' అనుకున్నారిద్దరు.

***

ఉదయం 4.30కి అలారం మోగటంతో నిద్రలేచింది స్వాతి. తలంతా దిమ్ముగా వుంది.

వళ్లంతా నొప్పులు.

చుట్టూ చూసింది.

''బీచ్‌లో ఉండాల్సింది ఇక్కడున్నానేమిటి?'' అనుకుంది. అప్పుడనుకుంది అదంతా కలని. శ్రీవల్లి తనను కలవటం, సునీల్- శ్రీరామ్‌ను కలవటం.

తను - సునీల్ బీచ్‌లో కలవటం. ఇవన్నీ కలలో జరిగాయని తెలుసుకుంది. మనసు తేలికపడింది.

కాని....

తెల్లవారు జాము కలలు నిజమవుతాయంటారు. నిజమేనా? అనుకునేంతలో ''నిజమే'' అన్నట్లుగా మోగింది ఆమె సెల్‌ఫోన్.

ఫోన్ ఆన్ చేసింది.

ఫోన్‌లో''......''

ఆ వార్త విని ఒక్కసారి కుప్పకూలిపోయింది. సెల్ చేజారి ఏ పార్ట్ కాపార్ట్ విడిపోవటం కూడా గమనించలేదామె.

ఫోన్‌లో ఆమె విన్నది ''శ్రీవల్లి, శ్రీరామ్ ఇద్దరూ షుమారుగా రాత్రి 12 గం॥ ప్రాంతంలో సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు''

శ్రీవల్లి- చాలా సున్నితం అంతకన్నా ఆమె మనసు. శ్రీరామ్, శ్రీవల్లి ఇద్దరూ ప్రాణానికి ప్రాణంగా ప్రేమించుకున్నారు.

శ్రీవల్లి నానమ్మ ఆరోగ్యం అడ్డంపెట్టి బలవంతంగా ఆమె బావతో పెళ్లి కుదిర్చారు.

చివరికిలా... వారిద్దరూ... చాలా దారుణం... ఘోరం...

''పెద్దల మూర్ఖత్వపు పట్టింపులు... అవుతాయి పిల్లల పాలిట ఘోరమైన శాపాలు''

షాక్‌నుండి కొంచెం తేరుకున్న ఆమెకు రెండు వస్తువులు కనిపించాయి. అవి శ్రీవల్లి చైన్, ఉంగరం.

'శ్రీవల్లి రాకుండా ఇక్కడికెలా వచ్చాయి! శ్రీవల్లి నిజంగా తన యింటికి వచ్చిందా?' ఒక్క నిముషం ఆలోచించింది.

అప్పుడు గుర్తుకొచ్చింది హఠాత్తుగా.

పనిమనిషి మల్లిక రాత్రి 12 గం॥లకు బెడ్‌రూం తలుపుతట్టింది.

''అమ్మగారు''

''ఊ... వస్తున్నా''

అప్పుడే కొంచెం గాఢనిద్రలో చేరుకున్నదామె. బలవంతంగా లేచి తలుపుతీసింది.

''శ్రీవల్లి అమ్మగారు'' మీ కిమ్మన్నారమ్మా''

'శ్రీవల్లినా? ఇప్పుడొచ్చిందా? ఎందుకొచ్చింది?' అనుకుంది.

''లోపలికి రమ్మని, నన్ను పిలవకపోయావా?''

''తను త్వరగా వెళ్లిపోవాలన్నారమ్మా, మిమ్మల్ని నిద్రలేపొద్దన్నారు'' జరిగింది గుర్తుకొచ్చింది స్వాతికి.

ఇంటికి లాక్ చేయటం కూడా మర్చిపోయి రోడ్డుమీదకు పరిగెత్తి కనబడిన ఆటో ఎక్కింది.

బీచ్ చేరుకొనేవరకు గుండెలు పగిలేలా ఏడుస్తూనే వుంది.

కన్నీరు, వరద్దై, వాగై పొంగుతోంది.

బీచ్ చేరుకుంది. జనం ఒక చోట గుమికూడి వున్నాడు. అక్కడకు చేరుకుంది. సునీల్ వున్నాడక్కడ.

క్రింద ఇసుకలో...

నిర్జీవులై పడివున్నారు శ్రీరామ్, శ్రీవల్లి ఇద్దరూ....

చనిపోయినా కూడా వారి ముఖాలు వింత కాంతులు వెదజల్లుతున్నాయి.

''పెద్దల మూర్ఖపు పట్టింపులు- పిల్ల జీవితాలకు ఘోరమైన శాపాలు''

శ్రీరామ్- శ్రీవల్లిల ప్రేమను శ్రీవల్లి పెద్దలు అంగీకరించలేదు.

ఆమె నానమ్మ అనారోగ్యం ఆసరా చేసుకొని ఆమె బావతో పెళ్లి నిశ్చయించారు. శ్రీవల్లి.... చాలా సున్నితం... ఏం చేయాలో తెలియక ఇలా....

''సునీల్... ఏమిటిది?... ఎందుకిలా?'' అంది స్వాతి వెక్కిళ్లమధ్య.

సునీల్ గొంతు బొంగురుబోయింది.

రాత్రి షుమారుగా 12గం॥లకు శ్రీరామ్‌ని, శ్రీవల్లి కలిసింది. చివరకి ఇద్దరూ... ఇలా... శవాలై...'' అతని గొంతు పూడుకుపోయి మాట రావటం లేదు.

ఎగసి ఎగసి పడుతున్న సముద్రంలోని అలలు సముద్రగర్భంలో సమాధి అయిన వారి ప్రేమకు సాక్ష్యాలు. పడమరన ఆకాశాన విరిసిన ఇంద్రధనుస్సు అంబరాన చేరిన వారి ఆశల హరివిల్లు.

వారిద్దరి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి.

సరిగ్గా ఆ సమయం....

శ్రీవల్లి వివాహముహూర్త సమయం.

★